జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 10 జూన్ 2026 | సంపుటి : 14 | సంచిక : 280 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పాలమాకుల మహిళా సంఘంలో

# భారీ స్కాం




21 మహిళా గ్రూపులకు బుక్ కీపర్ రోళ్ల మమత కుచ్చుటోపి

1 కోటి 56 లక్షలకు పైగా సొంతానికి వాడుకున్న బుక్ కీపర్ రోళ్ల మమత

పెద్దల సమక్షంలో డబ్బులు ఇస్తానంటూ ఒప్పందం

టైం కడిచిన డబ్బులు ఇవ్వని బుక్ కీపర్, అడిగితే బెదిరింపులు

తమకు న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయించిన మహిళలు

జాతీయ రహదారిపై ఇరువైపులా భారీగా నిలిచిపోయిన వాహనాలు





## దళితుల భూములపై

# కన్నేస్తే ఊరుకోం



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

49 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూమికి రక్షణ కవచం

సర్వే పూర్తయ్యాక ఫెన్సింగ్.. కబ్జాదారులపై కఠిన చర్యలు

## విద్య అనేది సమాజ

# అభివృద్ధికి పునాది

ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను బడికి పంపి వారి భవిష్యత్తును మెరుగుపరచాలి

-రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

శంషాబాద్ మండలం సాతంరాయ్ లో బడిబాట కార్యక్రమం

గ్రామంలో ర్యాలీ పాల్గొన్న జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్






**రాజేంద్రనగర్, జూన్ 09 (ప్రజా జ్యోతి)**

విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది అని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సాతంరాయి గ్రామంలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, డ్రాప్అవుట్స్ లేకుండా చూడడమే లక్ష్యంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, ప్రతి పిల్లవాడు పాఠశాలలో చేరేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను బడికి పంపి వారి భవిష్యత్తును మెరుగుపరచాలని పిలుపునిచ్చారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ బడులలో ఉచిత విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, స్టేషనరీ ఇతర సామగ్రి ఉచితంగా అందడంతో పాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. అలాగే పౌష్టికారమైన ఆహారం విద్యార్థులకు అందిస్తుందని ఆయన అన్నారు, రంగారెడ్డి జిల్లాలో బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చేరేవిధంగా తగు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని,అందరికీ అందుబాటులో విద్యానందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్,స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాయులు కిష్టారెడ్డి,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,వెంకటయ్య,సువర్ణ, ఉపాధ్యాయులు,మండల సిబ్బంది,క్లస్టర్ సి ఆర్ పిలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులకు

# రూ. 2000 వేల కోట్లు మంజూరు

సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీం



**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను రాత్రిం బావళ్ళు నిద్ర హారం లేకుండా వారం రోజుల పాటు హహర్నిశలు కష్టపడి సభను భారీ ఎత్తున విజయవంతం చేసిన పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరేకపూడి గాంధీ ని మంగళవారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇబ్రహీం మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.

## చిన్నపాటి వర్షానికే సిక్కి విలేజ్ రహదారి జలమయం

. నీట మునిగిన రోడ్లతో ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

. నాలా పూడికతీత పనులు వెంటనే పూర్తి చేయాలని స్థానికుల డిమాండ్



**బోయిన్ పల్లి, జూన్ 09.(ప్రజా జ్యోతి):** చిన్నపాటి వర్షానికే కంటోన్మెంట్ పరిధిలోని సిక్కి విలేజ్ ప్రధాన రహదారి జలమయమై ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మురుగు నీరు రోడ్డుపైకి చేరడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడం లేదని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాల్లో పూడిక పేరుకుపోవడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లక రహదారులపై నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలా పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ నేతలు

**తలకొండపల్లి,జూన్09 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్) చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను మంగళవారం వారి కార్యాలయంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం,బడుగు,బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో బీసీలందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం,స్వయం ఉపాధి పథకాలు అందేలా కార్పొరేషన్ ద్వారా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నిరుపేద బీసీల ముఖాల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం,బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన నూతి శ్రీకాంత్ గౌడ్ నాయకత్వంలో బీసీ కార్పొరేషన్ మరింత ప్రగతి సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఏస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మార్పు పేరుతో అభివృద్ధిని ధ్వంసం చేయొద్దు





**డంపింగ్ యార్డ్‌ను నెల రోజుల్లో తరలించాలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**క్రీడా ప్రాంగణాన్ని చెత్త నిల్వ కేంద్రంగా మార్చడం దురదృష్టకరం**

**తరలించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన**

**పల్లె ప్రగతి ఆస్తులను పరిరక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**మొయినాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి)** మార్పు పేరుతో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వీర్యం చేయడం సరికాదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి అనేక శాశ్వత వసతులు కల్పించామని గుర్తు చేశారు.

గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు, పరిశుభ్రతకు సంబంధించిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ అభివృద్ధి పనులు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకవైపు మూసీ ప్రక్షాళన కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రభుత్వం చెబుతుండగా, మరోవైపు జలాశయాలకు సమీపంలో భారీ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. కేవలం అర కిలోమీటర్ దూరంలో చెత్త నిల్వ కేంద్రం ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

యువత క్రీడల కోసం వినియోగించే క్రీడా ప్రాంగణాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్‌ను వెంటనే వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లోగా డంపింగ్ యార్డ్‌ను తరలించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అభివృద్ధి పేరుతో నిర్మించిన ప్రజా ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగునికి కృత్రిమ కాలు అందజేత**

**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :**



కుత్బుల్లాపూర్‌కు చెందిన దస్తగిరి ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోయి చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా కష్టాలు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించారు. దస్తగిరికి అవసరమైన సహాయం అందించేందుకు భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి, కృత్రిమ కుడి కాలు (ఆర్టిఫిషియల్ రైట్ లెగ్) అందేలా చర్యలు చేపట్టారు. శివకృష్ణ చొరవతో దస్తగిరికి కృత్రిమ కాలు అందడంతో ఆయన జీవితంలో కొత్త ఆశలు చిగురించాయి. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి న్యూ శక్తి దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి టి. చిరంజీవి, జవహర్‌నగర్ బలగంటి సీఈవో చింతల విజయ్ కుమార్, జినుక రఘు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్ పల్లి భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, సంధ్య, టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు వికలాంగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత అని మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు ర్యాలీగా బయలుదేరిన వివేకానంద నగర్ కాంగ్రెస్ నాయకులు

**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :**




శేర్లింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మియాపూర్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎన్ చంద్రకాంతరావు, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ జెండా దగ్గర నుండి సుమారు 50 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా వివేకానంద నగర్ రామకృష్ణ వీధి, వివేకానంద విగ్రహం మెయిన్ రోడ్ నుండి బయలుదేరి సీఎం బహిరంగ సభకు బయలుదేరారు. అనంతరం వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, శేర్లింగంపల్లి అభివృద్ధి అంటే ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్యే అంటేనే అభివృద్ధి అని ప్రజలు అందరూ భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి తాండవ కృష్ణ, జి ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, జి నర్సింగ్ రావు, కిషోర్, సునీల్ పటేల్, గ్రానైట్ సూర్యనారాయణ, టైగర్ పురుషోత్తం, కాలనీ యువ నాయకులు నందు, భార్గవ్, రిత్విక్, శ్రీను, భాస్కర్, నాని, కళ్యాణ్,భారీ ర్యాలీ గా తరలి వెళ్లారు.

# 13వ వార్డులో ఎస్ఐఆర్ కార్యక్రమం

ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొన్న కాలనీవాసులు

పరిగి, జూన్ 09 (ప్రజాజ్యోతి):పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ సమీనామీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో వార్డులోని ఓటర్ల వివరాల సేకరణ, ధృవీకరణ ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఓటర్లు తమ పాత ఓటర్ ఐడీ, కొత్త ఓటర్ ఐడీలతో హాజరై బీఎల్ఓల సహకారంతో మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. 2002 ఓటరు జాబితాలో తమ పేర్లు లేని వారు అవసరమైన పత్రాలను సమర్పించి వివరాలను నమోదు చేయించుకున్నారని కౌన్సిలర్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన కాలనీవాసులు, ఓటర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# జాఫర్‌పల్లి ఎకో అర్బన్ పార్కులో వన మహోత్సవం

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**




**పరిగి, జూన్ 09 (ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి మండలం జాఫర్‌పల్లి ఎకో అర్బన్ పార్కులో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మార్గదర్శకత్వంలో వికారాబాద్ జిల్లాలో ఆరు లక్షల మొక్కలను పెంచే లక్ష్యంతో అటవీశాఖ అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. జాఫర్‌పల్లిలో సుమారు 120 ఎకరాల విస్తీర్ణంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంతో ఎకో అర్బన్ పార్కును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే పార్కుకు శంకుస్థాపన జరిగిందని, దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. హెచ్ఎండీఏ ద్వారా మరిన్ని నిధులు సమీకరించి ఈ పార్కును రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన అర్బన్ పార్కుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే పరిగి పట్టణంలోని తిరుమల హిల్స్, నంబర్-1 స్కూల్ గ్రౌండ్‌లలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామని, ప్రజలు వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జాఫర్‌పల్లిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేశామని, పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, జూన్ 09 (ప్రజాజ్యోతి):** పరిగి మండలం చిగురాళ్లపల్లి గ్రామానికి చెందిన బోయిని వెంకటేశ్ భార్య స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- (రెండు లక్ష యాభై వేల రూపాయలు) విలువైన ఎల్.ఓ.సి. ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే కి బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కల్వకుర్తి ఎమ్మెల్యే

**తలకొండపల్లి,జూన్09 (ప్రజాజ్యోతి)**




తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల హరి మోహన్ రెడ్డి మనువడి తనయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల పరిధిలోని నాగేశ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై చిన్నారిని వారి తల్లిదండ్రులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పిల్లల జీవితాల్లో కొన్ని రోజులు మరుపురానివిగా నిలిచిపోతాయని,అటువంటి ప్రత్యేక సందర్భాలను ఈ విధంగా కుటుంబ సభ్యులు,ఆత్మీయుల సమక్షంలో వేడుకలు జరుపుకోవడం భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగులుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,డిసిసి నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరెడ్డి,కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరెడ్డి,మాదు వెంకట్ రెడ్డి,కాకి కృష్ణ,అవంచ నర్సింహారెడ్డి,చిన్నారి తల్లిదండ్రులు మిద్దెల భార్గవి నందీశ్వర్ రెడ్డి,యాదగిరి,సుదర్శన్ రెడ్డి రాజు,మహేష్ తదితరులున్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో రూ.36 లక్షల సెక్యూరిటీ బిల్లులపై భారీ అనుమానాలు

నెలకు రూ.10.79 లక్షల తేడాపై రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు

179 మంది సిబ్బంది చూపించి.. విధుల్లో 96 మందేనా?

11 ఏళ్లుగా కొనసాగుతున్న ఎస్ కె ఎస్ ఎస్ వ్యవహారంపై సమగ్ర విచారణకు డిమాండ్

కూకట్‌పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :
జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో గత 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ వ్యవహారంపై తీవ్ర ఆర్థిక, పరిపాలనా, సిబ్బంది, భద్రతా సంబంధిత అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పీహెచ్‌డీ స్కాలర్స్ చల్లా రామకృష్ణ రెడ్డి, పితాని సందీప్ గౌడ్ జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. వినతిపత్రంలో ప్రధానంగా సెక్యూరిటీ సిబ్బంది సంఖ్య, జీతాల చెల్లింపులు, హాజరు రిజిస్టర్లు, మాస్టర్ రోల్, ఓటీ లు, పిఎఫ్, అర్రేర్స్, వీక్లీ ఆఫ్లు, సిబ్బంది సంక్షేమ అంశాలపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో అధికారికంగా సుమారు 179 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నట్లు చూపిస్తున్నప్పటికీ వాస్తవంగా రోజువారీ డ్యూటీల్లో సుమారు 96 మంది మాత్రమే పనిచేస్తున్నారనే అంశాన్ని తక్షణమే భౌతికంగా ధృవీకరించాలని కోరారు. ఏ, బి, సి షిఫ్ట్‌ల వారీగా, హాస్టల్స్, ప్రధాన గేట్లు, పరీక్షల విభాగం, అకాడమిక్ బ్లాకులు, అడ్మిషన్ విభాగం, ఆర్ అండ్ డి, యూజీసీ, క్వార్టర్స్ తదితరఆ



ప్రాంతాల్లో సిబ్బంది డిప్లాయ్‌మెంట్‌ను పరిశీలిస్తే అధికారిక లెక్కలు, వాస్తవ పరిస్థితుల మధ్య భారీ వ్యత్యాసం ఉందనే అనుమానాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు.

179 మంది అధికారిక సిబ్బంది -- 96 మంది వాస్తవ డ్యూటీ సిబ్బంది = 83 మంది తేడా వస్తోందని, ఒక్కొక్కరికి సుమారు రూ.13,000 జీతం లెక్కన నెలకు దాదాపు రూ.10,79,000 వరకు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయా అనే కోణంలో పూర్తి స్థాయి ఆర్థిక ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

అలాగే ప్రతి నెలా రూ.36 లక్షలకు పైగా బిల్లులు యూనివర్సిటీ నుండి విడుదల అవుతున్న నేపథ్యంలో జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ అయిన జీతాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ఓటి చెల్లింపులు వాస్తవంగా విధుల్లో ఉన్న సిబ్బంది మధ్య పూర్తి పోలిక చేసి ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరారు. ఈ మొత్తం వ్యవహారంపై 2015 నుండి ఇప్పటి వరకు పూర్తి స్థాయి ఆర్థిక, పరిపాలనా, సిబ్బంది ఆడిట్ నిర్వహించి, అవసరమైతే ప్రస్తుత ఎస్ కే ఎస్ ఎస్ సంస్థను తక్షణమే తొలగించి కొత్త ఏజెన్సీని నియమించాలని రిజిస్ట్రార్‌ను కోరారు. రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర రావు స్పందించి వెంటనే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి కాల్ చేసి సెక్యూరిటీ రిజిస్టర్ తెప్పించి వాస్తవాలను అడిగి తెలుసుకొని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీటెక్ విద్యార్థులు, సాయిరాం, మనీష్, రామ్ చరణ్, లగడ్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల మహిళా సంఘంలో భారీ స్కాం

**రాజేంద్రనగర్, జూన్ 09 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో మహిళా సంఘాలలో భారీ స్కాం బయటపడింది. పాలమాకుల గ్రామంలో ఉన్న మహిళా సంఘాల కు సంబంధించి కొన్ని సంవత్సరాలుగా బుక్ కీపర్ గా వ్యవహరిస్తున్న పాలమాకుల గ్రామానికి చెందిన రోళ్ల మమత గ్రామంలోని దాదాపు 21 మహిళా గ్రూపులకు సంబంధించి నా డబ్బులను గ్రూపు సభ్యులకు తెలియకుండా తన సొంతానికి దాదాపు 1 కోటి 56 లక్షలకు పైగా డబ్బులను వాడుకొని మహిళా సంఘాలకు కుచ్చుటోపి పెట్టింది. దీనితో గ్రామానికి చెందిన మహిళ సంఘాల నాయకులు సభ్యురాలు పై అధికారులకు గ్రామ సర్పంచికి ఫిర్యాదు చేశారు. దీనితో అధికారులు దర్యాప్తు చేయడంతో బుకీపర్ రోళ్ళ మమత తన సొంతానికి డబ్బులు వాడుకున్నట్లు నిర్ధారించారు. మహిళా సంఘాల సభ్యులు తమ డబ్బులు తమకు కావాలంటూ ఆందోళనకు దిగడంతో పెద్దల సమక్షంలో డబ్బులు తిరిగి ఇస్తానంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం కుదుర్చుకొని నెలరోజులు గడిచిన ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకపోవడంతో బుక్ కీపర్ రోళ్ల మమతను మహిళా సంఘాల సభ్యులు అడగడంతో బెదిరింపులకు దిగినట్లు మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక తమకు న్యాయం చేయాలంటూ మంగళవారం పాలమాకులలోని హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై మహిళా సంఘాల సభ్యురాలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి ఆందోళన దిగారు. తమకు




న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించి కూర్చోవడంతో జాతీయ రహదారికి ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. తమకు న్యాయం చేసి బుక్ కీపర్ రోళ్ల మమతపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పాలమాకుల గ్రామ సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతూ మీరు ఇలా జాతీయ రహదారిపై ఆందోళన చేయడం పద్ధతి కాదన్నారు. మీకేమైనా సమస్య ఉంటే మాకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. గత నెల రోజులుగా మీరంతా ఓపికతో ఉన్నారు. కాబట్టి మాకు కొంచెం సమయం ఇస్తే అందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామన్నారు. దీంతో అమ్మాయిల సంఘాల సభ్యులు ధర్నాలు విరమించారు.

# దళితుల భూములపై కన్నేస్తే ఊరుకోం

**మేడ్చల్, జూన్ 9 (ప్రజాజ్యోతి):**
దళిత విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయించిన ఒక్క గజం భూమిని కూడా కబ్జా చేసేందుకు ఎవరినీ అనుమతించబోమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్ శివారులో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి మంత్రి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 1991లో గుండ్లపోచంపల్లి శివారు సర్వే నంబర్ 509లోని 49 ఎకరాల 20 గుంటల భూమిని దళిత విద్యార్థుల సంక్షేమం, శిక్షణా కార్యక్రమాల కోసం ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణకు చెందిన ఎస్సీ విద్యార్థులకు ఉద్యానవన శిక్షణ అందించేందుకు ఉద్దేశించిన ఈ విలువైన భూమిని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

**అన్యాక్రాంతాలపై కఠిన చర్యలు**

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములను కొందరు వ్యక్తులు గత ప్రభుత్వాల అండదండలతో, ఆర్థిక బలంతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన మంత్రి, దళితుల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. "అన్యాక్రాంతం చేస్తున్న వారిలో ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ



భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని రక్షిస్తాం" అని స్పష్టం చేశారు.

**సర్వే అనంతరం ఫెన్సింగ్ ఏర్పాటు**

49 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక అందిన వెంటనే పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని వెంటనే సర్వే పూర్తి చేసి హద్దురాళ్లు, గేట్లు ఏర్పాటు చేసి భౌతిక స్వాధీన స్థితిపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.

**దళితుల ఆస్తుల రక్షణలో వెనుకడుగు లేదు**

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా బాధ్యతతోనే తాను ఇక్కడికి వచ్చానని పేర్కొన్న మంత్రి, దళితుల ఆస్తులను కాపాడటంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయదన్నారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీయ ప్రభావాలకు ప్రభుత్వం భయపడదని, మాటల్లో కాదు చేతల్లో చూపిస్తామని హెచ్చరించారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు**

ఎస్సీ, ఎస్టీల భూముల విషయంలో ఎవరైనా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసేందుకు కూడా ప్రభుత్వం వెనుకాడదని మంత్రి స్పష్టం చేశారు. "49 ఎకరాల 20 గుంటల్లో ఒక్క గజం భూమి పోయినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది" అని హెచ్చరించారు.

**రైతుల ప్రయోజనాలకూ భరోసా**

అదే సమయంలో ఆ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రైతుల ప్రయోజనాలను కూడా పరిరక్షిస్తామని మంత్రి తెలిపారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు అవసరమైన దారులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని, రైతులను ఎవరైనా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, వీసీ అండ్ ఎండీ హనుమంత్ నాయక్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి బి. శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. శంకర్, మేడ్చల్ ఆర్డీవో శ్యాంప్రసాద్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ, మేడ్చల్ డిప్యూటీ తహసీల్దార్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతుల అవస్థలు..!

- యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి
- రైతు ఎన్ను గోవర్ధన్ రెడ్డి

**చేవెళ్ల జూన్ 09(ప్రజా జ్యోతి):** ఎరువుల కొనుగోలుకు ప్రభుత్వం అమలు చేస్తున్న యాప్ విధానం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన రైతు ఎన్ను గోవర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలు, గోదాముల్లో ఎరువులు సమృద్ధిగా ఉన్నప్పటికీ రైతుల చేతికి మాత్రం అందడం లేదని విమర్శించారు. ఎరువులు కొనుగోలు చేయాలంటే ముందుగా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారని, అయితే చాలా మంది రైతులకు ఆ యాప్ డౌన్‌లోడ్ కావడం లేదని తెలిపారు. డౌన్‌లోడ్ అయినా ఎకరానికి ఒకటి నుంచి రెండు బస్తాలు మాత్రమే ఇస్తామంటున్నారని, అది పంట అవసరాలకు ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అనేక మంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవని, అలాంటి రైతులకు ఎరువులు పూర్తిగా అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు పనులు ప్రారంభమయ్యే కీలక సమయంలో రైతులను



ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. యాప్ విధానం వల్ల ఫర్టిలైజర్ దుకాణదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యాప్‌లో నమోదు లేకపోతే ఒక్క బస్తా కూడా విక్రయించలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. దీంతో రైతులు, వ్యాపారులు ఇద్దరూ నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల విక్రయాల్లో యాప్ విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మూడు రోజులుగా కనిపించని యువకుడు



బోయిన్‌పల్లి, జూన్ 9.(ప్రజా జ్యోతి): కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురైన ఓ యువకుడు మూడు రోజులుగా కనిపించకుండా పోవడంతో బోయిన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. చిన్నతొక్కట్టకు చెందిన మొహమ్మద్ నిషాద్ (28) ఈ నెల 7న ఉదయం ఇంటి నుంచి వెళ్లిన అనంతరం తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. బంధువులు గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో తండ్రి మొహమ్మద్ నౌషాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో పేదలకు అండగా నిలుస్తున్నాం

ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 09 (ప్రజాజ్యోతి) :** ఎల్.బి.నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నందు నివాసం ఉంటున్న శివకుమార్(33)కిడ్నీలకు సంబంధించి పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి వారి వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా దరఖాస్తు చేయించారు. దీనికి సంబంధించి రెండు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు కాగా బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా మాకు ఎంతో సంతృప్తి లభిస్తుందన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం దక్కిందన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుమారుడి ఆరోగ్య సమస్య విషయంలో సుదీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, దీప్ లాల్, ఇటికల యాదగిరి, మహ్మద్ యాసిన్, జోగు నాగేష్, బట్టు అంజయ్య, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువ నాయకుడు



**తలకొండపల్లి,జూన్09 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యువ నాయకుడు సప్పిడి రమేష్ కాంగ్రెస్ పార్టీ వీడీ మంగళవారం గ్రామ సర్పంచ్ మరియు ముదిరాజ్ నాయకుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం యాదవ్ వారికి గులాబి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన రమేష్ మాట్లాడుతూ..సర్పంచ్ వెంబడి ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, రాంపూర్ మత్స్యకారుల సొసైటీ జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్, యువ నాయకులు రొయ్యల రమేష్, సప్పిడి శివ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వేదికను ప్రారంభించిన బ్లెండర్స్ ప్రైడ్ డ్రింకింగ్ వాటర్




**హైదరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :**
బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ 'బ్లెండర్స్ ప్రైడ్ రిజర్వ్‌డ్ ఎక్స్‌పీరియెన్సెస్' పేరుతో కొత్త సాంస్కృతిక వేదికను ప్రారంభించిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రుచిని కేవలం ప్రముఖ చెఫ్ కూనల్ కపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లైవ్ గ్యాస్ట్రో-ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పారు. సంగీతం, సువాసనలు, స్పర్శానుభూతి, ప్రత్యేక రుచి అనుభవాలను సమ్మిళితం చేస్తూ పాల్గొనేవారికి వినూత్న అనుభూతిని అందించిందని తెలిపారు. ఆధునిక వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రుచిని బహుళ ఇంద్రియ అనుభవంగా మలిచేందుకు ఈ వేదికను రూపొందించామని తెలిపారు. చండీగఢ్, గురుగ్రామ్, జైపూర్ తర్వాత కొల్‌కత్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమం దేశంలోని కీలక నగరాల్లో మరో 10కిపైగా ఈవెంట్లతో కొనసాగనుందని తెలిపారు.

# మల్కాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

- పుష్పగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- ప్రజల నుంచి విశేష స్పందన



**చేవెళ్ల, జూన్ 9 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో పుష్పగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కౌన్సిలర్ మాదవి యాదిరెడ్డి సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని క్యాటరాక్ట్‌తో పాటు కంటి సంబంధిత పలు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, చికిత్స అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుష్పగిరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ త్రివేణి మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయిలో వేల రూపాయలు ఖర్చయ్యే వైద్య పరీక్షలను పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్ మాదవి యాదిరెడ్డి మాట్లాడుతూ..కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే ఇబ్బందులను నివారించవచ్చన్నారు. గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించడం వల్ల ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి ఫౌండేషన్ సిబ్బంది యశ్వంత్, శివ, బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.

# ఈతను పాఠ్యాంశంలో చేర్చేందుకు మంత్రి హామీ -- రవీందర్ ముదిరాజ్ పోరాటానికి గుర్తింపు



**కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి )**

ఈ సందర్భంగా ఈతను పాఠ్యాంశంలో చేరుస్తామని ప్రకటన చేసినందుకు,మంత్రి కర్రతో చేసిన చేప బొమ్మను ఇస్తూశాలువాతో సన్మానించడం జరిగింది, నా పోరాటం పాఠ్యాంశంలో చేర్చాలని 25 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలకు విన్నవించినాను,అతను స్పందిస్తూ ఇది తప్పనిసరిగా క్యాబినెట్ మీటింగ్ లో పెట్టి ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్యఅంశంలో చేర్చే విధంగా చేస్తానని,ఆ వెంటనే సంబంధిత అధికారులకు క్రీడా శాఖ వారికి, విద్యాశాఖ వారికి,ఫోనులో మాట్లాడి ఈ ఒక సబ్జెక్టును జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో అందివ్వాలని,సంబంధిత అధికారులకు,ఆర్డర్ ఇవ్వడం జరిగింది,పాఠ్య అంశంలో చేర్చడానికిహామీ ఇస్తున్నాను మొన్ననే మా నియోజకవర్గంలోని నలుగురు పిల్లలు ఈత,రాక,సాధన అని తెలియక,చనిపోవడం జరిగింది, తమరు, రవీందర్ ముదిరాజ్ చేస్తున్నటువంటి ఈ యొక్క పోరాటాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను తమరు, సేకరిస్తున్నటువంటి ఈ యొక్క డాటాను నేను, చూసి అభినందిస్తున్నాను అని నన్ను షాలువతో సన్మానించారు,నీవద్ద ఇంకేదైనా సమాచారం, ఉంటే నాకు అందించవలసిందిగా తెలియజేయడం జరిగింది, యొక్క కార్యక్రమంలో బాచుపల్లి మాజీ కార్పొరేటర్,సర్పంచ్ ఆగం పాండు, రాబోలు,జితేందర్, రాజేష్ మొదలగువారు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

సీఎం సహకారంతో ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి

ఇళ్లు లేని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్



**కొత్తూర్ జూన్ 09 (ప్రజా జ్యోతి)** నిరుపేదల సొంతింటి కలను నేరవేర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని ఆయన చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.ప్రజాపాలనలో ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి సహకారం ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆయన వెల్లడించారు.గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన కూడా పోలేదని ఆయన విమర్శించారు. అర్హులైన అందరికీ ఎమ్మెల్యే శంకరన్న సారథ్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ చెప్పారు.

# అమ్మ పుణ్యవతి తల్లి దీవెన పథకం కింద రూ.11 వేల చెక్ పంపిణీ



**ఆడబిడ్డ జననాన్ని ప్రోత్సహిస్తూ సర్పంచ్ శాపురం రాజు మాణిక్యం సహాయం**

**మొయినాబాద్ : జూన్ 9(ప్రజా జ్యోతి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శాపురం రాజు (మాణిక్యం) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "అమ్మ పుణ్యవతి తల్లి దీవెన" పథకం కింద మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పథకం ద్వారా బాబు లేదా పాప జన్మించిన కుటుంబాలకు రూ.11,000 ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కుండే శేఖర్ -- శ్వేత దంపతులకు ఆడబిడ్డ జన్మించడంతో పథకం కింద 7వ చెక్‌గా రూ.11,000 చెక్‌ను సర్పంచ్ శాపురం రాజు అందజేశారు. ఆడపిల్లల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించడంతో పాటు తల్లులకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం అందజేస్తున్నామని చెప్పారు. గ్రామంలో జన్మించే ప్రతి శిశువు కుటుంబానికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే గ్రామంలోని అర్హులైన ప్రతి తల్లి, కుటుంబానికి భవిష్యత్తులో కూడా ఈ పథకం ద్వారా అండగా ఉంటానని, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని సర్పంచ్ శాపురం రాజు (మాణిక్యం) స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి )** 130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజుల స్వామి నగర్, సిద్దార్థ్ నగర్, జై శ్రీరామ్ నగర్, మరాఠీ బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రాజుల స్వామి నగర్లో భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య, సిద్దార్థ నగర్ లో భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు శానిటేషన్ సమస్య, వరద నీటి సమస్య, జై శ్రీరామ్ నగర్ లో సీసీ రోడ్డు సమస్యతో పాటు నాలా సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పారిశుధ్య నిర్వహణ, భూగర్భ డ్రైనేజీ పనులలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అనంతరం వారు మాట్లాడుతూ.... గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ ను ఎంతో అభివృద్ధి పరిచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ డివిజన్ తో పాటు అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఈఈ సుబ్రహ్మణ్యం, డీజీఎం శ్రావణి, వివిధ విభాగాల అధికారులు అలాగే స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పోలే శ్రీకాంత్,



వారాల వినోద్, రాజ్ కుమార్ ముదిరాజ్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, గుబ్బల లక్ష్మీ నారాయణ, రవి, వేణు, మరాటి అశోక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, స్వామి, చందు,గట్టు అశోక్, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అక్తర్ షరీఫ్



**హైదరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ హైకోర్టు న్యాయవాది, విద్యావేత్త మహమ్మద్ అక్తర్ షరీఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 ఏళ్లుగా న్యాయవాదిగా సేవలందిస్తున్న అక్తర్ షరీఫ్ నిరుపేదలకు చట్టాలపై అవగాహన కల్పించడం, మానవ హక్కులు, విద్యా పాలన, బాలల రక్షణ తదితర అంశాలపై అనేక సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. టీసీసీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శాంతి, మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఓయూ నుంచి ఎంఏ, బీఎడ్, ఎల్ఎల్బీ పట్టాలు, ఆస్ట్రేలియా నుంచి డీఎస్ఎం పట్టా పొందిన ఆయన విద్యా, న్యాయ రంగాల్లో విశేష సేవలకు పలు పురస్కారాలు అందుకున్నట్లు చెప్పారు.

# టీ ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ సమీప డంపింగ్ యార్డ్‌పై ప్రభుత్వ దృష్టి

**కుత్బుల్లాపూర్ జూన్ 9(ప్రజా జ్యోతి )**

బాచుపల్లి పరిధిలోని సాయి నగర్, టీ ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ అండ్ డిగ్రీ కాలేజ్ ఫర్ గర్ల్సులి సమీపంలోలి ఏర్పడిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు మరియు విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టేట్, మైనారిటీ, బీసీ మరియు సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత స్థలాన్ని సందర్శించి, పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజారోగ్యం మరియు పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్‌ను పూర్తిగా శుభ్రపరిచి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన ఈ సందర్భంగా స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ పర్యటన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టేట్, మైనారిటీ, బీసీ మరియు సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇద్దరూ కలిసి డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడి పరిస్థితులు, దుర్గంధం, దోమల సమస్యతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య ఇబ్బందులపై చర్చించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థినులు మరియు పరిసర కాలనీల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అతి త్వరలోనే ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని హన్మంత్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి



తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరీ , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లిప్రజా సంక్షేమమే లక్ష్యంగా, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారనే సందేశాన్ని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది.

# పోచమ్మ అమ్మవారి కృపతో భక్తి శ్రద్ధల మధ్య 16వ వార్షికోత్సవ వేడుకలు

**. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**




**బోయిన్ పల్లి,జూన్09.(ప్రజా జ్యోతి):** బాపూజీనగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తుల సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, శంకర్, నాగరాజు, రాము, కనకరాజు, టీంకు, వెంకట్, శ్రీనాథ్, దుర్గయ్య, శ్రీకాంత్, కరణ్ సింగ్, సాయిబాబా యాదవ్, విక్కీ, వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు 'నాలా'పోటు

## ఓఆర్సీ లేకుండానే భూ కన్వర్షన్ మంజూరు!

**కొంపల్లి జూన్ 9 ప్రజా జ్యోతి:-** దూలపల్లి డివిజన్ పరిధిలోని రెవెన్యూ నిబంధనలను కొందరు అధికారులు నిలువునా తుంగలో తొక్కారు. ఇనాం లేదా అసైన్డ్ భూములకు అత్యంత కీలకమైన ఓఆర్సీ (రాఎఎబజూఖఅఎఎ =అస్త్రష్ట్ర జవతీఅటఅఎఫ్వ) పత్రాలు లేకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయేతర భూమిగా మార్పిడి (చీూూూ జశీఅజవతీంఅశీఅ) చేస్తూ పచ్చజెండా ఊపేశారు. లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ ప్రయోజనాలకు గండి కొడుతూ, రియల్టర్లకు లబ్ధి చేకూర్చేలా జరిగిన ఈ వ్యవహారం ఇప్పుడు స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. అసలు ఏం జరిగింది? విశ్వసనీయ సమాచారం ప్రకారం.. స్థానిక దుండిగల్ గండి మైసమ్మ దూలపల్లి డివిజన్ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 150 లోని సుమారు ఎకరాల భూమికి నాలా కన్వర్షన్ మంజూరైంది. నిబంధనల ప్రకారం ఇనాం భూములు లేదా ప్రభుత్వ శరతులు గల భూములను కమర్షియల్, వెంచర్ల పరంగా మార్చుకోవాలంటే 'ఓఆర్సీ' కాపీ తప్పనిసరి. కానీ, సదరు భూమికి ఎలాంటి యాజమాన్య హక్కుల పత్రాలు (రా=జ) లేవని తేలింది. రికార్డులు అసంపూర్తిగా ఉన్నప్పటికీ, కేవలం కొద్దిరోజుల్లోనే ఈ ఫైల్ క్లియర్ కావడం వెనుక భారీ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు ఏం చెబుతున్నాయి? తెలంగాణ/భూ మార్పిడి చట్టం (చీూూూ చాఫ్) ప్రకారం.. వివాదాస్పద భూములు, ప్రభుత్వ లేదా అసైన్డ్



భూములకు స్పష్టమైన యాజమాన్య ధ్రువీకరణ (రా=జ/పట్టా) లేనిదే కన్వర్షన్ ఇవ్వడం చట్టవిరుద్ధం. ఒకవేళ పొరపాటున లేదా ఉద్దేశపూర్వకంగా ఇస్తే, ఆ కన్వర్షన్ ఆర్డర్ చెల్లకుండా పోతుంది. కానీ ఇక్కడ మాత్రం ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి క్లియరెన్స్ లేకపోయినా, క్షేత్రస్థాయి పరిశీలన (ఖీఅవత్రీస ×అంజూవష్ఠఅశీఅ) సరిగ్గా చేయకుండానే నాలా పర్మిషన్ ఎలా ఇచ్చారనేది మిస్టరీగా మారింది. లక్షల్లో చేతులు మారాయా? ఈ అక్రమ నాలా కన్వర్షన్ వెనుక స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సాధారణ రైతులకు చిన్న పని కావాలన్నా నెలల తరబడి తిప్పించుకునే కొందరు అధికారులు, ఈ వివాదాస్పద భూమికి మాత్రం రాత్రికి రాత్రే పచ్చజెండా ఊపడం వెనుక భారీగా చేతులు మారాయనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఫీజులు, నిబంధనలను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులకు మేలు చేయడంపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలి.. ఈ అక్రమ నాలా కన్వర్షన్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఫైలుపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే సదరు నాలా అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కోరుతున్నారు.

# వెల్జాల్ లో ఘనంగా ఎల్లమ్మ తల్లి దేవాలయ నాలుగోవ వార్షికోత్సవ వేడుకలు





**ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించిన రజక సంఘం నాయకులు**

**తలకొండపల్లి,జూన్ 09 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో రజకుల కుల దైవం శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఆలయం వద్ద రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణం,అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి రజకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సియల్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువనేత వానరాసి వెంకటేష్,మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్ లు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి సియల్ శ్రీనివాస్ యాదవ్ తన సొంత డబ్బులు రూ. 1లక్ష రూపాయలు అందించటం జరిగిందని గుర్తు చేశారు. దేవాలయం నిర్మించడంతోనే మంగళవారం ఇంత ఘనంగా నాలుగోవ వార్షికోత్సవం జరుపుకుంటున్నాం అంటే ఆయన సహాయ సహకారాలతో అని కొనియాడారు. ఆనాడు గుడి నిర్మాణానికి డబ్బులు లేక తీవ్ర ఆర్థిక సమస్యతో ఉంటే,నేనున్నాను అంటు భరోసా ఇచ్చిన నేతని రజక సంఘం సభ్యులు కొనియాడారు. దేవాలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన నాయకులకు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటామని ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో నాయకులు సియల్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యువనేత వారనాసి వెంకటేష్,జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్,చీపిరి రమేష్,నీరడి సుధాకర్ పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం రజక సంఘం నాయకులు వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కల్వకోలు వెంకటయ్య,తిరుపతయ్య,జర్నలిస్ట్ యాదగిరి,శ్రీనివాస్,శ్రీశైలం,రాజు,నరేష్,సిహ్మాయ్య,వెంకటేష్,రవి,యాదయ్య,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో ఘనంగా శతచండీ యాగం

**ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**తలకొండపల్లి,జూన్ 09 (ప్రజాజ్యోతి)** ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో మెలగాలని భక్తి భావంతోనే ముక్తి లభిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ హనుమాన్ దేవాలయంలో గత మూడు రోజుల నుండి పేద పండితులు శ్యాంసుందర్ శర్మ,సిద్ధార్థ శర్మలతో పాటు మరికొందరు వేద పండితుల ఆధ్వర్యంలో శత చండీ మహాయాగం ఘనంగా నిర్వహించారు. మహాయాగంలో భాగంగా తొలి రోజు గురువందనం,సంతాన పాశుపత పూజ,సుమంగళి మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం లోక కళ్యాణం కోసం జరిపిన శతచండి మహాయాగం చివరి రోజున వైభవోపేతంగా వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదాలు పొందడం శుభప్రదమైన విషయమని వారు అన్నారు. ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలని భక్తి భావంతోనే ముక్తి లభిస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,డిసిసి నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,ఖానాపూర్ గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు హనుమాన్ దేవాలయ భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

**మేడ్చల్ జిల్లా డీఈఓ కు టి యు డబ్ల్యూ జే నాయకుల విజ్ఞప్తి**



**కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో 50% రాయితీ కల్పించేలా ప్రభుత్వ యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( టి యు డబ్ల్యూ జే- ఐజేయు) మేడ్చల్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం జిల్లా విద్యాధికారి (డిఈఓ) రేణుకా దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇచ్చేలా తగు సూచనలతో ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఇఓ వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎవరైనా జర్నలిస్టులు తమ పిల్లలకు ఫీజు రాయితీ కోరుతూ ఆయా పాఠశాలల పేరుమీద వ్యక్తిగతంగా లెటర్ కావాలనుకునేవారు నేరుగా జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, జిల్లా జర్నలిస్టు నాయకులు రామారావు, ప్రసాద్, భూపాల్, నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కౌన్సిలర్ వేణు గౌడ్

**సొంత నిధులతో బోర్‌వెల్, మోటార్ ఏర్పాటు చేసి నీటి సమస్యకు పరిష్కారం**



**ఎల్లంపేట్, జూన్ 9 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ 15వ వార్డు బర్మాజీగూడలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయాలనే లక్ష్యంతో వార్డు కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. తన సొంత ఖర్చులతో బోర్‌వెల్ వేయించి, బోర్ మోటార్‌ను సోమవారం ఏర్పాటు చేయించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఎలాంటి ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా స్వయంగా ముందుకు వచ్చి నీటి సమస్యను పరిష్కరించడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, వేణుగోపాల్ గౌడ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజా సేవలో ముందుండి, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ వార్డు అభ్యున్నతికి కృషి చేస్తున్న కౌన్సిలర్‌ను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సద్ది యాదిరెడ్డి, నూతనకల్ మాజీ ఎంపీటీసీ షేక్ షైన్ పాషా, లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ విగ్నేష్, మధు, శ్రీధర్, సత్యనారాయణ, బిక్షపతి, శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు




**శామీర్ పేట్, జూన్ 09,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ సర్కిల్ సీఐ గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న కొండా నరసింహా రెడ్డి ని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న శ్రీనాథ్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్ కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ కొండా నరసింహా రెడ్డి కి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిస్థితులపై మాట్లాడారు. ప్రజలు మున్సిపాలిటీలో శాంతియుతంగా ఉండేందుకు నాయకులు కృషి చేయాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బండి జగన్నాధం, వెంకట్ రెడ్డి, వెంకటగిరి ప్రసాద్, దామోదర్ రెడ్డి, హరిమోహన్ రెడ్డి, రుక్మారెడ్డి, ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

**- బీజేపీ యువ మోర్చా ధర్నా**




**చేవెళ్ల జూన్ 9 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులపై పెరుగుతున్న ఫీజుల భారాన్ని తగ్గించేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు కుండే గణేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి, కుత్తూరు మహేందర్‌తో పాటు మధుకర్, రాఘవేంద్ర చారి, జైసింహా, శ్రీతమ్, రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి పారదర్శక విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ యువ మోర్చా పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నాలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలంటే ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,జూన్09 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఆమ్లెట్ విలేజ్ సంఘాయిపల్లి గ్రామంలో పెరుమల్ల తిరుపతి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది. గ్రామ నాయకుల మరియు వార్డు సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ మొక్తాల అనంత నరసింహులు గౌడ్ వారి మరణం పట్ల సానుభూతి తెలుపుతూ వెంటనే మంగళవారం బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చారు. వారికి తక్షణ సహాయంగా రూ. 4వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జనార్దన్ రెడ్డి,పబ్బ మహేందర్,వార్డు సభ్యులు రమేష్,నరేష్,నాయకులు కేశవులు,శ్రీను ,గోపాల్,రాజు ,వెంకటయ్య,శ్రీను, చెన్నకేశవులు, రాంపూర్ గ్రామ యువ నాయకులు శ్రీకాంత్,శివ,సిద్దు తదితరులున్నారు.

# కాలనీల్లో కొత్త మురుగునీటి పైప్‌లైన్ల ఏర్పాటుకు వినతి

**హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎంను కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, జూన్ 9 (ప్రజా జ్యోతి) :** ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యల పరిష్కారం కోసం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ముత్యం రెడ్డి నగర్, నాగి రెడ్డి కాలనీ, ఎగ్జిక్యూటివ్ కాలనీ, దినకర్ నగర్, మాధవి నగర్, అయ్యర్ బస్తీ, రాజీవ్ వీకర్ సెక్షన్ ప్రాంతాల్లో కొత్త మురుగునీటి పైప్‌లైన్ల మంజూరు చేసి, వెంటనే పనులు ప్రారంభించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో చాలా కాలంగా కొనసాగుతున్న మురుగునీటి పారుదల సమస్యల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పాతబడిన పైప్‌లైన్లు, తరచూ జరిగే బ్లాకేజీలు, రోడ్లపైకి చేరుతున్న మురుగునీరు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని వివరించారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధి పనులపై కూడా జీఎంతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలంటే తాగునీరు, మురుగునీటి వ్యవస్థల బలోపేతం అత్యంత అవసరమని పేర్కొన్న శాంతి శ్రీనివాస్ రెడ్డి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎం, ప్రతిపాదనలను పరిశీలించి అవసరాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత ప్రాంతాల పరిస్థితులను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రతినిధులు మరియు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,జూన్09 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఆమ్లెట్ విలేజ్ సంఘాయిపల్లి గ్రామంలో పెరుమల్ల తిరుపతి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది.గ్రామ బిఆర్ఎస్ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మరియు గ్రామ సర్పంచ్ వట్టేలా నిర్మల శ్రీశైలం యాదవ్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.మృతుని దహన సంస్కారాలు నిమిత్తం తక్షణ సహాయంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.3వేల రూపాయలు అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ రూ.2వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టేలా నిర్మల శ్రీశైలం యాదవ్ తోపాటు వార్డు సభ్యులు నరేష్,మాజీ వార్డ్ సభ్యులు తిరుపతయ్య,సీనియర్ నాయకులు వేదం ఉదయ్ శంకర్,చిల్కం శేఖర్,పబ్బ సంపత్ కుమార్,శ్రీశైలం,రాజు,ఆంజనేయులు,కుమార్,రొయ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ఘటనలో తొమ్మిదికి చేరిన మృతుల సంఖ్య

**విశాఖపట్నం :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది. మరో ఆరుగురు కార్మికులకు గాయాలు అయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. సోమవారం నాడు సాయంత్రం 1500 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉన్న 150 టన్నుల మోల్టెన్ మెటల్ లాడెల్ పేలిపోయి, దాదాపు 25 అడుగుల విస్తీర్ణంలో హాట్ మెటల్ ఎగసిపడింది. ఘటన సమీపంలో ఉన్న కార్మికుల మీద హాట్ మెటల్ పడడంతో, ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడంతో ప్రాణాలు తొమ్మిది మంది కోల్పోయారు. మృతులు: గోల్డ్ కుమార్ (మేనేజర్) జీవీ అప్పారావు (సైడ్ ఆపరేటర్) ప్రభాకరరావు (స్టాండ్ 3 ఆపరేటర్) జి.భానుకుమార్ (షిఫ్ట్ ఇన్చార్జి, స్టాండ్-అ) కృష్ణ నాగు (స్టాడ్ -4 ఆపరేటర్) రమణ (పౌడర్ కలాసీ-కాంట్రాక్ట్ వర్కర్) త్రినాథ్ (స్టాండ్ ఆపరేటర్-కాం ట్రాక్టు వర్కర్) ఎన్. అప్పలరాజుగా (స్టాండ్ ఆపరేటర్- కాంట్రాక్టు వర్కర్) గుర్తుతెలియని మరో వ్యక్తి

క్షతగాత్రులు: పైడిరాజు రావూరి మల్లికార్జునరావు పల్లెల శ్రీనివాస్ అర్జున్ అప్పారావు సత్యానంద్ సూరిబాబు స్టీల్ మెల్టింగ్ షాప్) నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడంతోనే ఈ ప్రమాదం జరిగిందని కార్మికుల ఆరోపణలు. .

## గంజాయి మత్తులో యువకుల వీరంగం

**సత్తెనపల్లి :** గంజాయి మత్తులో యువకుతు వీరంగం సృష్టించారు. ఒక మహిళతో వాగ్వాదం చేసారు. వలస కూలీపై విచక్షణారహితంగా దాడి చేసారు. దాడికి పాల్పడిన యువకులు జనసేన కార్యకర్తలుగా స్థానికులు చెబుతున్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని దమ్మాలపాడులో ఘటన జరిగింది. రామాలయ నిర్మాణ పనుల కోసం వచ్చామని చెప్పినా వినిపించుకోకుండా కార్మికుడిపై దాడి జరిపారని బాధితుడు పేర్కోన్నాడు.

# 20 రోజులైనా వీడని మిస్టరీ!

**ఫామ్‌హౌస్‌లో సాయికుమార్ మృతి.. నిజాలు నిగ్గుతేల్చాలని ఏసీపీకి వినతి**

**నిందితుల అరెస్టుకు ఎమ్మార్పీఎస్ డిమాండ్**



**చేవెళ్ల, జూన్ 9 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలోని ఓ ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీ సందర్భంగా మసీదుబండకు చెందిన కొడిచర్ల సాయికుమార్ అనుమానాస్పద మృతి కేసు రోజురోజుకూ మిస్టరీగా మారుతోందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన జరిగి 20 రోజులు గడిచినా కేసులో ఎలాంటి పురోగతి లేకపోవడం, ఇప్పటివరకు ఒక్కరినీ అరెస్టు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. గత నెల 17న అర్ధరాత్రి కనకమామిడిలోని ఓ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు హాజరైన సాయికుమార్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు తెలిపారు. అయితే ఘటన జరిగిన ప్రదేశంలో సీసీ కెమెరాలు లేకపోవడం, మరణానికి గల కారణాలపై ఇప్పటికీ స్పష్టత రాకపోవడంతో కేసు మిస్టరీగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు చేవెళ్ల ఏసీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు. కేసును లోతుగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలికితీయాలని, బాధ్యులను వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "సాయికుమార్ మృతి వెనుక ఉన్న నిజాలను బయటపెట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు నరేందర్ మాదిగ, జిల్లా కార్యదర్శి శివశంకర్ మాదిగ, చేవెళ్ల మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ మాదిగ, శేరిలింగంపల్లి అధ్యక్షుడు నరేష్ మాదిగ, ప్రేమ్‌కుమార్ మాదిగ, నగేష్ మాదిగ, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌పై అభ్యంతరకర బ్యానర్లను ఖండిస్తూ మాట్లాడుతున్న బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మద మల్లికార్జున్, బీజేపీ నాయకులు.

.ఈటలపై అభ్యంతరకర బ్యానర్లు సరికాదు
.పార్టీకి ద్రోహం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
.కంటోన్మెంట్‌లో బీజేపీ నేతల ఆగ్రహం



**బోయిన్ పల్లి,జూన్09(ప్రజా జ్యోతి):** పార్టీలో ఉంటూ బాధ్యతగల ఎంపీ ఈటల రాజేందర్‌పై అక్కసుతో అభ్యంతరకర పోస్టులతో బ్యానర్లను ఏర్పాటు చేయడం సరికాదని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మద మల్లికార్జున్ అన్నారు. మంగళవారం ఆరవ వార్డు పరిధిలోని గాయత్రి గార్డెన్‌లో కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.పార్టీ ఎంతో నమ్మకంతో సముచిత స్థానం కల్పించిన వ్యక్తి ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమని ఆమె పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన సమయంలో పార్టీ నాయకులపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈటల రాజేందర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక శక్తిగా ఎదిగారని అన్నారు. అలాంటి ప్రజానాయకుడిపై అభ్యంతరకర ప్లెక్సీలు ఏర్పాటు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేసే వారిపై, వారు ఎంతటి వారైనా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ బలోపేతం ఒక్క వ్యక్తిపై ఆధారపడదని, బీజేపీకి బలమైన కార్యకర్తల6 బలం ఉందన్నారు.భానుకా నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ, స్వార్థ రాజకీయాల కోసం పార్టీలు మారుతూ సాటి సభ్యులను మోసం చేసిన చరిత్ర రామకృష్ణదని ఆరోపించారు.బీఆర్ఎస్‌లో ఆశించిన పదవి రాకపోవడంతో బీజేపీలో చేరిన ఆయన, మూడు నెలల్లోనే స్వలాభం కోసం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అర్హతలు లేకపోయినా పార్టీ సముచిత స్థానం కల్పించిందని, అయినప్పటికీ రాష్ట్రంలో సౌమ్య నాయకుడిగా పేరొందిన ఎంపీ ఈటల రాజేందర్‌పై అభ్యంతరకర ప్లెక్సీలు ఏర్పాటు చేయడం నమ్మకద్రోహంతో సమానమని పేర్కొన్నారు.పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తిని శాశ్వతంగా బీజేపీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సాధారణ వ్యక్తిగా ఉన్న రామకృష్ణ కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఎలా సంపాదించారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.తాను తవ్వుకున్న గుంతలో తానే పడినట్లైందని, ఇలాంటి వ్యక్తులకు తగిన శిక్ష జరగాల్సిందేనని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే హిమాయత్‌నగర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు

**డంపింగ్ యార్డుపై విమర్శలు చేయడం సమంజసం కాదు షాబాద్ దర్శన్**

**అభివృద్ధికి సహకరించాలి, ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు**



**మొయినాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూ ప్రాంతంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని ఆరోపించడం సరికాదని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే కేంద్రంగా డంపింగ్ యార్డ్‌ను నిర్మించి గ్రామాల నుంచి వచ్చే చెత్తను అక్కడే డంప్ చేసే విధానాన్ని అమలు చేసింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు డంపింగ్ యార్డ్‌ను సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాంతాన్ని చెత్తకుప్పగా మార్చిందని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు. అంతేకాకుండా ఆ ప్రాంత అభివృద్ధి కోసం కూరగాయల మార్కెట్‌తో పాటు పూల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని వెల్లడించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు సహకరించాలని, రాజకీయ ఆరోపణల కంటే అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని షాబాద్ దర్శన్ సూచించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు నిధులు కేటాయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పట్నం రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు బొక్క వెంకటరెడ్డి, చాకలి శ్రీశైలం, అమిత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి,జూన్09 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్) చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను మంగళవారం వారి కార్యాలయంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ భేటీలో రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం,బడుగు,బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో బీసీలందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం,స్వయం ఉపాధి పథకాలు అందేలా కార్పొరేషన్ ద్వారా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నిరుపేద బీసీల ముఖాల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం,బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన నూతి శ్రీకాంత్ గౌడ్ నాయకత్వంలో బీసీ కార్పొరేషన్ మరింత ప్రగతి సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఏస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం వస్తే సమాజాన్ని అణిచివేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్..

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ఫెర్టిలైజర్ :** మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ తొక్కిపెడుతూ ఎవరు మాట్లాడితే వాళ్లను జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకుడు, కమాన్‌పూర్ మార్కెట్ కమటి మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్ట్ చేయడంతో రామగుండం సీపీ కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతీ రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని, పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి జడ్జి చెప్పారని, ఈసారి కూడా జడ్జి పూదరి అరెస్ట్ చెల్లదని వెనక్కి పంపించారని, రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు పోలీసులు తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు.హైదరాబాద్ వార్తలు

ఈనాడు మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యంగం, పోలీసుల రాజ్యం నడస్తుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తలేదన్నారు. రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకునే కర్ణాటక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిండని, మంథనిలో రాజ్యాంగాన్ని వంచించి అవమానపర్చి చేతులో పట్టుకున్నందుకు సిగ్గు పడాలన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన జోకర్ తమ్ముడు కలిసి తనపై రౌడీషీట్ పెట్టించాడని, అయినా తాము వాళ్లను, వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన పోలీసులను వదిలిపెట్టామని అన్నారు. కానీ పూదరి సత్యనారాయణను రాత్రి రెండు గంటలకు పట్టుకు వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు హైదరాబాద్‌లో ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని, వాళ్లకు వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడువదని, ఇంకా రెండున్నర ఏండ్లు మాత్రమేనని, ఆ తర్వాత ఇదే రోడ్డు మీద మీ భార్య, తల్లి కూడా ఇక్కడ ఏడ్చే రోజులను తీసుకువస్తమని హెచ్చరించారు. గౌడ్స్, కాపు వర్గాల్లో మా వాళ్లలో వాళ్లకే తగువులాటలు పెట్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని ఆరోపించారు.

రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే జైలుభరో కార్యక్రమం పెడుతామని చెప్పామని, జైలుభరో పెడితే మమ్మల్ని జైల్లో పెట్టడానికి మీ జైల్లు సరిపోవని ఆయన అన్నారు. ఐపీఎస్ అధికారి అంటే రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని, కానీ ఇక్కడ ఐపీఎస్ అధికారి ఉన్నా రాజ్యాంగం అవమానపడుతుందంటే మీ యూనీఫాంకే అవమానం అని గమనించాలని, పూదరి సత్యనారాయణ అరెస్ట్ చెల్లదని రెండోసారి కోర్టు జడ్జి వెనక్కి పంపించారని ఆయన గుర్తు చేశారు. ఆత్మహత్య చేసుకున్న బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్ మెంట్, బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఇస్తమని రాజు మృతికి కారకుడైన వ్యక్తి బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆయన వివరించారు. అయితే రాజు ఆత్మహత్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడే కారకుడు కావడంతో బాధిత కుటుంబానికి ఇచ్చే రూ.25లక్షలు ఇవ్వకుండా మోసం చేయడానికి, సదరు వ్యక్తిని కాపాడటానికి, దుద్దిళ్ల శ్రీధర్ కు వత్తాసు పలుకడానికి రాత్రికి రాత్రే పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని, ఏ-1ను వదిలిపెట్టి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఇంత దౌర్భాగ్యమా అని ప్రశ్నించారు. ఆనాడు ఇక్కడ పని చేసిన ఎస్ఐలు, సీఐలను జైలుకు పంపడానికి దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తే తాను కాపాడినా వాళ్లకు ఆ విశ్వాసం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంలో మంథని సీఐ రాజు, ఏసీపీ రమేష్‌ను మిమ్మల్ని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. మరో రెండున్నర ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, పదేండ్లు తాము అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో కలిసి గొప్పగా సేవలు అందించామని ఓపిక పడుతుంటే అరాచకాలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు ఇక్కడ పని చేసిన పోలీసులు నిష్పక్షపాతంగా పని చేశారని, గంజాయి కుట్రకు ఇక్కడ సీపీగా ఉన్న దుగ్గల్ సహకరించడని దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసుల ఆశ్రయించిన విషయం గుర్తించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు పోలీసులను వాడుకుంటరని, రామగుండం సీపీ పరిధిలో పని చేసే వాళ్లతో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే కాటారం, భూపాలపల్లి జిల్లా, రామగుండం సీపీ పరిధిలోని పోలీసులు తమ కార్యకర్తలను కేసులతో అణిచివేయలేరని, దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుటామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తనను తన భార్యను అంతం చేసే దాకా పోరాటం చేస్తూనే ఉంటమన్నారు. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనీఫాం రక్షిస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్గించి గౌరవించేలా పని చేయాలని ఆయన హితవు పలికారు.

**బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే శంకరిగిరి మాన్యాలే...మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు శంకరగిరి మాన్యాలు తప్పవని, జీవితంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు కన్నెర్ర జేస్తారని ఆయన అన్నారు. రామగుండం సీపీ పరిదిలోని సీఐలు, ఎస్సైలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. ఆనాడు పూదరి సత్యనారాయణగౌడ్ పై పెట్టిన కేసును జడ్జి రిజెక్ట్ చేశారంటే పోలీసులు అవమానపడాలని ఆయన అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్ సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని గమనించాన్నారు. రామగుండం సీపీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయలని బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, ఇక్కడి పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సీపీ ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నత్త నడకన భద్రాద్రి 'కొత్త వారధి' పనులు

### -- అప్రోచ్, సైడ్బర్మ్ పనుల్లో నాణ్యత లేమి

### -- పనుల పరిశీలనలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ

### -- గోదావరికి వరదొస్తే వారధి నిర్మాణ పనుల ఖర్చు వృథాయేనా?

### -- నెల రోజులు కావస్తున్నా కొత్త వారధిపై జరగని రాకపోకలు

**బూర్గంపహాడ్ :** పాత వంతెన శిథిలావస్థకు చేరడంతో పది కాలాల పాటు ఉండాలన్న లక్ష్యంతో సారపాక- భద్రాచలం మధ్యలో కోట్ల రూపాయలతో నిర్మించిన కొత్త వారధికి ఇటీవల అప్రోచ్ కుంగి ఊడిపోవడంతో రాకపోకలు నిలిపివేసిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులైనా ఈ అప్రోచ్ పనులతో పాటు సైడ్బర్మ్ పనులు నత్త నడకన సాగుతున్నాయని వాహనదారులు, భక్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం అన్ని అడ్డంకులను అధిగమించి వినియోగంలోకి వచ్చిన ఈ వంతెనకు ఇటీవల నెల రోజుల క్రితం అప్రోచ్ కుంగి రాత్రికి రాత్రే ఊడిపోవడంతో అధికారులు అప్రమత్తమై నూతన వంతెనపై రాకపోకలు నిలిపివేశారు. అయితే ఆనాటి నుంచి ఇప్పటివరకు ఆ పనులు ముమ్మరంగా చేపట్టకుండా నత్త నడకన సాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చేస్తున్న మరమ్మతు పనుల్లో సైతం నాణ్యత పాటించడం లేదనే వాదనలూ భక్తులు, వాహనదారుల నుండి లేకపోలేదు. అప్రోచ్, సైడ్ బర్మ్ పనులకు వాడే మెటీరియల్ తో పాటు ఇతర సామగ్రిని నిబంధనలు పాటించకుండా నాణ్యత లేకుండా వాడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వంతెన అప్రోచ్ పనులు జరుగుతుండడంతో కొత్త వారధి వైపు రాకపోకలు పూర్తిగా నిలిపివేసినప్పటికీ సరైన ప్రమాద సూచికలు రహదారిపై ఉంచకపోవడం, ఉంచినా రాత్రిళ్లు అవి అక్కడ లేకపోవడంతో భద్రాచలం వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలు నూతన వారధి ఉన్న వైపు వెళుతుండడం, ముందుకు వెళ్లాక మట్టి గుట్టలు కనిపించి ఆగి తిరిగి పక్క నుండి వెళ్తూ ప్రాణాలను రక్షించుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. తెలియని వాహనదారులు ఆటువైపు వెళితే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదు. రాత్రిళ్లు వాహనాలు అటువైపు వెళ్లకుండా ప్రమాద సూచికలు



పెట్టి పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

**కొరవడిన ఎన్‌హెచ్ అధికారుల పర్యవేక్షణ**

భద్రాద్రి నూతన వంతెన అప్రోచ్ పనులు, సైడ్ బర్మ్ పనులను ఎన్హెచ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉండగా పనుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని పలువురు మండిపడుతున్నారు. పది కాలాల పాటు ఉండాల్సిన నూతన బ్రిడ్జి నిర్మాణ విషయంలో ఆది నుంచి సంబంధిత శాఖ అధికారులు ఇదే పద్దతిని పాటిస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. పనుల పర్యవేక్షణ చేయని, పాటించని విషయంలో సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సంబంధిత అధికారులపై ఆగ్రహం సైతం వ్యక్తం చేశారు. ఆ సంఘటన జరిగిన కొన్ని నెలలకే వంతెన అప్రోచ్ కుంగిపోవడం... నెలరోజులైనా పనులు ముందుకు సాగకపోవడంపై ఇటు వాహనదారులు, అటు రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

**వరదస్తే నిధులు నీళ్లపాలేనా?**

ప్రతి ఏడాది గోదావరి వరదలు జూన్, జూలై, ఆగస్టు నెలల్లో వస్తుంటాయి. భద్రాచలం-సారపాక నూతన వంతెన అప్రోచ్ కుంగిపోవడంతో నెల రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు. అయితే పనులు నత్త నడకన సాగుతుండటంతో ఈ నెలాఖరు నుంచే వర్షాలు మొదలై ఎగువ ప్రాంతాల నుంచి గోదావరి వరదనీరు వచ్చి చేరితే అప్రోచ్ పనుల కోసం చేసిన లక్షల రూపాయల నిధులు నీళ్లపాలయ్యే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. వరదలొస్తాయని తెలిసినా ఎన్హెచ్ అధికారులు గుత్తేదారులతో ఈ మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టకుండా జాప్యం చేయడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కొత్త వారధిపై వాహన రాకపోకలు జరగకపోయినా హైమాస్ లైట్లు వెలుగులు ఉంటున్నాయని... పాత వారధిపై కొన్ని లైట్లు వెలగడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కొత్త వారధిపై లైట్లు వెలగకుండా చూసి పాత వారధిపై మరమ్మతులకు గురైన లైట్లు బాగుచేయిస్తే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అప్రోచ్ పనుల్లో నాణ్యత పాటించేలా గుత్తేదారులను పర్యవేక్షించాలని, సరైన మెటీరియల్ వాడేలా చూడాలని, త్వరలో నూతన వారధిపై రాకపోకలు సాగేలా చూడాలని వాహనదారులు, భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మార్పు పేరుతో అభివృద్ధిని ధ్వంసం చేయొద్దు

- డంపింగ్ యార్డ్‌ను నెల రోజుల్లో తరలించాలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- క్రీడా ప్రాంగణాన్ని చెత్త నిల్వ కేంద్రంగా మార్చడం దురదృష్టకరం
- తరలించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన
- పల్లె ప్రగతి ఆస్తులను పరిరక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**మొయినాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి)** మార్పు పేరుతో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వీర్యం చేయడం సరికాదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి అనేక శాశ్వత వసతులు కల్పించామని గుర్తు చేశారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు, పరిశుభ్రతకు సంబంధించిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ అభివృద్ధి పనులు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు మూసీ ప్రక్షాళన కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రభుత్వం చెబుతుండగా, మరోవైపు జలాశయాలకు సమీపంలో భారీ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. కేవలం అర కిలోమీటర్ దూరంలో చెత్త నిల్వ కేంద్రం ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువత క్రీడల కోసం వినియోగించే క్రీడా ప్రాంగణాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్‌ను వెంటనే వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లోగా డంపింగ్ యార్డ్‌ను తరలించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అభివృద్ధి పేరుతో నిర్మించిన ప్రజా ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థినికి ఎమ్మెల్యే విజయరమణారావు అభినందన

**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రుషిగాని వినూత్న నేపాల్ రాజధాని ఖాట్మండులో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అండర్-12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అంతర్జాతీయ వేదికపై రాణించి దేశానికి, పెద్దపల్లి నియోజకవర్గానికి పేరు తెచ్చిన కరాటే విద్యార్థిని వినూత్నను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం కాల్వశ్రీరాంపూర్ లో ప్రత్యేకంగా అభినందించారు. వినూత్నను శాలువాతో సన్మానించి, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన వినూత్న, ఆమె తల్లిదండ్రులను మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.

**కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు రూ.66,07,656ల విలువ గల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య సుదర్శన్ రావు, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఈ 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి'

**ఇల్లెందు :** ఈనె ల 20వ తేదీన ఇల్లెందు కోర్టు పరిధిలో జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చెయ్యాలని జడ్జి స్వరూప కాటం కోరారు. మంగళవారం స్థానిక ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో సాయంత్రం ఇల్లెందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇల్లెందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్జి స్వరూప కాటం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ నెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్.హెచ్.ఓ.లు బాధ్యతగా సహకరించి రాజీ పడదగిన కేసులను ఇరువర్గాలను సమన్వయ పరిచి, ఆయా స్టేషన్లలో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీపడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, యాష్ ట్యాంకర్.. ?ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలు


**జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుండి భద్రాచలం వెళు_న్న భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తున్న యాష్ ట్యాంకర్ లారీ మాచినేనిపేట తండా సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం ధాటికి రెండు వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో బస్సులో ఉన్న 42 మంది ప్రయాణికులు ఎటువంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటపడడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.హైదరాబాద్ వార్తలు కాగా ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇల్లెందుకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సాంబశివరావుతో పాటు, ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మాలపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోటయ్యకు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డుపై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రమాదం జరిగిన తీరుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## నాని 'ది పారడైజ్' మళ్లీ వాయిదా? రవితేజ 'ఇరుముడి' కోసమేనా!

నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఆ తర్వాత ఆగస్టు 21కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఆగస్టు 21వ తేదీని మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' సినిమా లాక్ చేసుకోవడంతో నాని సినిమా పోస్ట్‌పోన్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సినిమాకు సంబంధించిన కొంత వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉండటమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోషల్ మీడియాలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం.. 'ది పారడైజ్' చిత్రం సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ప్రచారం మాత్రమేనని, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని ఇండస్ట్రీ టాక్. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది పారడైజ్' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు.


## 'పెద్ది'కి మళ్లీ రిపేర్లు.. సెకండాఫ్‌లో కీలక మార్పులు, కొత్త వెర్షన్ సిద్ధం!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమా కంటెంట్ విషయంలో వచ్చిన విమర్శలను మేకర్స్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చిన నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని మరింత మెరుగుపరచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. హీరోయిన్‌ను చూపించిన తీరు, కొన్ని షాట్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు చెబుతూ ఆ సన్నివేశాలను తొలగించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం థియేటర్లలో ఆ మార్పులతో కూడిన వెర్షన్ ప్రదర్శితమవుతోంది. అయితే తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది'లో మార్పులు అక్కడితో ఆగలేదని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండాఫ్ నిడివి, కథనం వేగంపై ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఎడిటింగ్ మార్పులు చేయాలని చిత్రబృందం నిర్ణయించినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో సెకండాఫ్‌లో వచ్చే కొన్ని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌ను తగ్గించి, వాటి స్థానంలో రామ్ చరణ్ మరియు జగపతి బాబు పాత్రల మధ్య భావోద్వేగపూరిత సన్నివేశాలను జోడించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ఈ మార్పులతో కథ మరింత బలంగా, భావోద్వేగంగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నారట. అలాగే సినిమాలోని కొన్ని నెమ్మదిగా సాగిన భాగాలను కత్తిరించి, కథనాన్ని మరింత రేసీగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల దృష్టిని నిలబెట్టేలా సెకండాఫ్‌ను మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎడిటింగ్ పనులు పూర్తయిన తర్వాత చిత్రానికి మళ్లీ సెన్సార్ అనుమతి తీసుకుని, కొత్త వెర్షన్‌ను థియేటర్లలో ప్రదర్శించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా, ముఖ్యంగా వచ్చే వీకెండ్‌కు ముందే ఈ అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, మిశ్రమ టాక్ వచ్చినప్పటికీ 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు ఈ కొత్త మార్పులు సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తాయా? కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. విడుదల తేదీ ఖరారు!






బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## వీడి అనుమానంలో మనం విడిపోయేలా ఉన్నాం'



యంగ్ హీరో రాగ్ మయూర్ నటించిన లేటెస్ట్ సైకాలాజికల్ కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ సినిమాకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్తియాని, హిరాచంద్ దండ్ నిర్మించారు. ఈ చిత్రంలో మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ప్రతి విషయానికి అనుమానపడే వ్యక్తిగా హీరో రాగ్ మయూర్ కనిపించారు. ప్రతిదాన్ని అనుమానించే హీరో పెళ్లి విషయంలో ఏం చేశారనే నేపథ్యంలోనే ఈ మూవీని తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో ప్రిన్స్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, ?అజయ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూలై 10న థియేటర్లలో సందడి చేయనుంది.





## నాగ చైతన్య సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌పై క్రేజీ బజ్ ..

### ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ జత కట్టిన క్రేజీ కాంబో

అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు భారీ థ్రిల్లర్ మూవీ 'వృష కర్మ'లో నటిస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓటీటీ సిరీస్ 'దూత' రెండో సీజన్ కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రారంభమైన 'దూత 2'పై రోజురోజుకు ఆసక్తికరమైన వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన 'దూత' తొలి సీజన్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణను సొంతం చేసుకుంది. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ సిరీస్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, నాగ చైతన్యకు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు రెండో సీజన్ మరింత భారీ స్థాయిలో తెరకెక్కనున్నట్లు సమాచారం. తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న వార్తల ప్రకారం, ప్రముఖ నటి భూమిక చావ్లా 'దూత 2'లో కీలక పాత్ర పోషించనున్నారట. ఈ విషయంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, భూమిక పాత్ర కథలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, నాగ చైతన్య-భూమిక కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది. ఇప్పటికే 2018లో వచ్చిన 'సవ్యసాచి' చిత్రంలో నాగ చైతన్యతో కలిసి నటించిన భూమిక, ఇప్పుడు 'దూత 2'లో మరో ఆసక్తికరమైన పాత్రలో కనిపించబోతున్నారని టాక్. ఆమె పాత్ర కథనంలో కీలక మలుపులకు కారణమవుతుందని కూడా సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి సీజన్‌లో ప్రింట్ మీడియా, వార్తాపత్రికల నేపథ్యంలో సాగే భయానక మిస్టరీని దర్శకుడు విక్రమ్ కె కుమార్ అద్భుతంగా చూపించారు. జరగబోయే ఘటనలను ముందుగానే చెప్పే వార్తాపత్రికల కాన్సెప్ట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో సీజన్‌లో పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి దర్శకుడు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ, డిజిటల్ ప్రపంచం లేదా మరొక వినూత్నమైన అంశాన్ని కథలో భాగం చేయనున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ మాత్రం కథకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. ఇక ఈ సిరీస్ మరో ప్రత్యేకత ఏమిటంటే, నాగ చైతన్య కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన కెరీర్‌లో నిర్మాతగా ప్రారంభించిన తొలి ప్రాజెక్ట్ 'దూత 2' కావడం విశేషం. దీంతో ఈ సిరీస్‌పై చైతన్య ప్రత్యేక శ్రద్ధ పెట్టుతున్నట్లు సమాచారం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com